ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం । 16 । సెప్టెంబరు । 2025 పేజీలు 5

## భారీ వరదలతో విద్యుత్ శాఖకు 6.5 కోట్ల నష్టం

జిల్లా ఎస్ఈ శ్రవణ్ కుమార్

3





# కదంతొక్కిన అంగన్‌వాడీలు

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 15. (ప్రజాజ్యోతి). తెలంగాణ అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల ఇళ్ల ముందు సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు.

3

# ఐదు గేట్ల ఎత్తివేత

నిజాంసాగర్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 15 .ఉమ్మడి జిల్లా వరప్రదాయని ఆయన నిజాంసాగర్ ప్రాజెక్టుకు సోమవారం భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు 5 గేట్లు ఎత్తి 33,910 క్యూసెక్కుల నీటిని దిగవన ఉన్న మంజీరా నదికి విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఏఈఈలు సాకేత్, అక్షయ్ తెలిపారు.

5



## నేడు మండల ఎస్.జి.ఎఫ్. క్రీడల ఎంపిక పోటీలు

గాంధారి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి). గాంధారి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెట్ సంగంలో మంగళవారం రోజు మండల స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి, వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "అండం 14, అండర్ – 17 విభాగాల్లో కబడ్డి, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో బాలురు, బాలికల ఎంపిక పోటీలు జరుగనున్నాయి. జోనల్ స్థాయి పోటీల కోసం ప్రతీ క్రీడలో ముగ్గురు ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేస్తాం" అని తెలిపారు.ఎంపిక పోటీలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా బోనఫైడ్ సర్టిఫికేట్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. త్వరలోనే జిల్లా స్థాయి క్రీడల షెడ్యూల్ వెలువడనున్నందున, ఎంపిక ప్రక్రియను ముందుగానే చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**– జి పి ఓ లకు తహసీల్దార్ రేణుక చౌహాన్ ఆదేశం**

గాంధారి సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి) గాంధారి మండలానికి కొత్తగా వచ్చిన 25 మంది గ్రామ పంచాయతీ అధికారులు (జిపిఓలు)తో సోమవారం సమావేశం నిర్వహించారని తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో జిపిఓల విధి విధానాలు, పంచాయతీ స్థాయిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు పద్ధతులపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రేణుక చౌహాన్ మాట్లాడుతూ "ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే ప్రతి జిపిఓ ప్రధాన కర్తవ్యం. గ్రామ స్థాయిలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని శ్రద్ధగా పర్యవేక్షిస్తూ, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలి" అని సూచించారు.అలాగే, రికార్డు నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని, ప్రతి అంశాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని ఆమె ఆదేశించారు. అధికారులు గ్రామాల్లో ప్రజలతో నేరుగా మమేకమై, వారిలో అవగాహన పెంచే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.సమావేశంలో మండల పంచాయతీ అధికారి, సిబ్బంది, కొత్తగా నియమితులైన జిపిఓలు పాల్గొన్నారు.

## రైతాంగ పోరాట జ్యోతి మళ్లీ రగిలించాలి–

**మోతీరాం నాయక్ పిలుపు..**

గాంధారి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి). గాంధారి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభలో సిపిఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్ రైతాంగాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ఈ సభకు ప్రకాశ్ నాయక్ అధ్యక్షత వహించగా, కిషన్ రావు, మధు నాయకులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ %–% "భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో వేలాది మంది రైతులు, కూలీలు ప్రాణాలు అర్పించారు. వారందరికీ ఈ సభ నుండి జోహార్లు అర్పిస్తున్నాం" అని తెలిపారు.ఆయన విమర్శిస్తూ %–% "బిజెపి, ఆర్ఎస్ఎస్ చరిత్రను వక్రీకరిస్తూ విమోచన మనీ పేర్లతో మతపరంగా మలచే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ సాయుధ పోరాటం కులమతాలకతీతంగా దోపిడీదారులపై జరిగిన యుద్ధం. కానీ ఆ సమయంలో ఆర్ఎస్ఎస్ శక్తులు రజాకార్లకు తాబేదారులుగా ఉన్నవారు తప్ప పోరాటంలో లేరు" అని అన్నారు.చాకలి ఐలమ్మ, రెడ్డి కొమరయ్య, ముగ్దుం మహినోద్దీన్, షేక్ బందగి వంటి అనేక వీరుల త్యాగాలను గుర్తు చేస్తూ %–% "చరిత్రను వక్రీకరిస్తే చరిత్రే ప్రశ్నిస్తుంది. రైతులు, కూలీలు ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బలరాం నాయక్, పోతంగల్ సాయిలు, రాములు, గైని సాయిలు, గైని స్వామి, సాయవ్వ, భూపాల, సంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో కౌలు రైతు మృతి



గాంధారి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి). గాంధారి మండలంలోని ముదేల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పొలంలో పనులు చేస్తూ కరెంట్ షాక్‌కు గురైన ఓ కౌలు రైతు మృతిచెందాడు.వివరాల్లోకి వెళ్తే%ౌ% అదే గ్రామానికి చెందిన కర్రోల్ల సాయిలు (57) కాగుల మొగులయ్య అనే రైతు పొలాన్ని కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేసుకుంటున్నాడు. సోమవారం మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో భార్య లలితతో కలిసి పొలంలో కలుపు పనులు చేస్తుండగా, లలిత ఇంటికి భోజన సర్దు కోసం వెళ్లింది. ఆ సమయంలో సాయిలు నీరు పెట్టడానికి స్టార్టర్ వద్దకు వెళ్ళాడు.స్టార్టర్ వద్ద విద్యుత్ వైరు తెగి ఉండటంతో చేతివేళ్లు తగలడంతో సాయిలు కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.సాయిలు ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపారు.

## చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు నాంది



గాంధారి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి). గాంధారి మండలంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం పూర్వ ప్రాథమిక తరగతులను మండల విద్యాధికారి శ్రీహరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %–% "నాలుగు సంవత్సరాల వయస్సు నుండి పిల్లలను పూర్వ ప్రాథమిక తరగతుల్లో చేర్పించాలి. గాంధారి మండలంలో ఈ పాఠశాలతో పాటు గాంధారి ప్రాథమిక బాలికల పాఠశాల, వండ్రికల్ ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయి. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఏఎపీసీ చైర్మన్ వడ్ల శారద, పాఠశాల హెడ్‌మాస్టర్లు కల్పన, భవ్యశ్రీ, సీఆర్పీ రాజు, రామారావు, పూర్వ ప్రాథమిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్

**బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జువ్వాడి శ్రీకాంత్**



గాంధారి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి). గాంధారి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జువ్వాడి శ్రీకాంత్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు యూరియా కోసం అర్ధరాత్రి నుంచే సొసైటీల వద్ద క్యూల్లో నిలబడాల్సి వస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "రైతులు చెమటోడ్చి పండించిన పంటకు యూరియా వేయాలన్నా ఎరువు అందక రైతాంగం విసుగుతో, ఆవేదనతో ఉంది. రైతులు కష్టాల్లో ఉన్నా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రం హైదరాబాదులోని విల్లాలు, ఫామ్‌హౌసుల్లో జల్సాలు చేస్తూ కాలక్షేపం చేస్తున్నారు" అని శ్రీకాంత్ మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. "రైతుల పంటను కాపాడటానికి యూరియా అవసరమై రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది. ఇకనైనా రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు" అని ఆయన హెచ్చరించారు.

## మరమ్మతులకు నోచని మాజీ ప్రధాని విగ్రహం





బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 15. బాన్సువాడ పట్టణం లో ఇందిరాగాంధీ చౌరస్తాలోని ఇందిరాగాంధీ టర్నింగ్ వద్ద వాహనాల తాకిడికి ఇందిరా గాంధీ విగ్రహం పూర్తిగా శిథిలాస్తుకు చేరుకుంది అందరు ప్రధాన నాయకులు తిరిగే ప్రధాన రహదారి అయినప్పటికీ ఎవరి కంటికి కనబడడం లేదు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికార%శీ%లో ఉంది పార్టీ ప్రధాన నాయకురాలు విగ్రహం మరమ్మత్తుల నోచుకోలేక పోతుంది విగ్రహం శిథిలావస్థకు ప్రజలు విగ్రహానికి చూస్తూ వాపోతున్నారు అక్కడ నుంచి ప్రయాణించే వాహనదారులు ఎప్పుడు కోలుతుందో అని భయాందోళనకు గురి అవుతున్నారు రాజకీయ నాయకులు,అధికారులు స్పందించి విగ్రహానికి వెంటనే మరమ్మత్తులు చేయాలంటున్న ప్రజలు.




## పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 15. బాన్సువాడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ తో పాటు పట్టణంలోని సాయి కృపానగర్ కాలనీలో గల ఎస్టీ బాలుర కళాశాల వసతి గృహంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం వారికి షీ టీం రోడ్డు ప్రమాదాలు మాదకద్రవ్యాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం వారు పాటలు మాటల రూపంలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు.విద్యార్థులు భవిష్యత్తుపై మంచి లక్ష్యాన్ని ఎంచుకొని చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ముందుకు సాగాలని అటు తల్లిదండ్రులకు ఇటు ఉపాధ్యాయులు అధ్యాపకులకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు.విద్యార్థులు బంగారు భవిష్యత్తు కోసం మాదకద్రవ్యాలు తదితర చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని సైబర్ నేరాలపై అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవింగ్ గంజాయి డ్రగ్స్ తదితర వాటిపై అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలపై టోల్ ఫ్రీ నెంబర్1930, షీ టీమ్స్ పై పిసి అనిల్,డబ్ల్యూ పిసి ప్రియాంక అవగాహన కల్పించారు.ఏదైనా అవసరం అయితే డయల్ 8712686094 అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేయాలని అన్నారు. మహిళలు చిన్నపిల్లలపై జరుగుతున్న హత్య నేరాలు బాల్యవివాహాల్లు లైంగిక నేరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు.సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి శేషారావు ప్రభాకర్ సాయిలు, ఎక్సైజ్ సీఐ దిలీప్,కళ బృందం సభ్యులు,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్,విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ -పంచాయతీ ఆపరేటర్ కు ఘన నివాళి



నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్15(ప్రజాజ్యోతి). సూర్యాపేట జిల్లాకు చెందిన ఈ పంచాయతీ ఆపరేటర్ ఏలేటి సోమిరెడ్డి జీతాలు రాక ఆత్మహత్య చేసుకోవడంతో సోమవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఈ పంచాయతీ ఆపరేటర్లు మాట్లాడుతూ..చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న ఈ పంచాయతీ ఆపరేటర్ల వేతనాలు గత మూడు నెలలుగా విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులతో జీవనాన్ని కొనసాగిస్తున్నామని,ఇటీవలే మనస్థాపానికి చెందిన ఈ పంచాయతీ ఆపరేటర్ సోమిరెడ్డి జీవితంపై విరక్తి చెంది మృతి చెందారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ పంచాయతీ ఆపరేటర్ల వేతనాలను పెంచి బకాయి ఉన్న మూడు నెలల వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్ చారీ,సిబ్బంది,పంచాయితీ కార్యదర్శులు,ఈ పంచాయితీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో దర్గా ఉత్సవాలు

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్15(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రం లోని గోపాల్ పేట్ గ్రామంలో పీరానే పీర్ గౌసే ఆజం దస్తగీర్ హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ దర్గా ఉత్సవాలు సోమవారం భక్తి శ్రద్ధలతో, కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఖాన్ ఖాయే ఆబిదుల్ హాష్మీ పీఠాధిపతి హజ్రత్ ముహమ్మద్ షరీఫోద్దీన్ షత్తారీ ఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో దర్గా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ దర్గా ఉత్సవాలలో సంగారెడ్డి జిల్లా అన్నాసాగర్ ఖాన్ ఖాయే హాష్మీ దర్గా జనషిన్ హజ్రత్ సూఫీ షా మొహమ్మద్ హుస్సేన్ షత్తారీ ఉల్ ఖాద్రీ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై దర్గా ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ఖురాన్ పఠణంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం దర్గా వద్ద గంధం, చాదర్ లను దర్గాపై సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఖవ్వాలీ కార్యక్రమమం నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా ఈ ఉర్సు ఉత్సవాలు జరిగాయి. నాగిరెడ్డి పేట మండలంతో పాటు ఎల్లారెడ్డి, లింగంపేట, నిజాంసాగర్, పిట్లం, మెదక్, తదితర మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల్తుమ్మెద దర్గా పీఠాధిపతి హజ్రత్ సూఫీ షా మొహమ్మద్ రహీం షత్తారీ ఉల్ ఖాద్రీ, హజ్రత్ సూఫీ షా మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ షత్తారీ ఉల్ ఖాద్రీ, రాస్పల్లి దర్గా పీఠాధిపతి,హజ్రత్ సూఫీ షా ఆబిద్ అలీ షత్తారీ ఉల్ ఖాద్రీ, మహమ్మద్ అబ్దుల్ కరీం షత్తారీ ఉల్ ఖాద్రీ, షాదుల్లా చిస్తీ ,షా మునీర్ బాబా,ఖాజా, షా ఇబ్రహీం, ఫరీద్, గౌస్, మస్యుద్దిన్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## భారీ వరదలతో విద్యుత్ శాఖకు

# 6.5 కోట్ల నష్టం

**-జిల్లా ఎస్ఈ శ్రవణ్ కుమార్**

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్15(ప్రజాజ్యోతి). ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా,వరదలతో జిల్లాలో విద్యుత్ శాఖకు 6.5 కోట్ల నష్టం వాటిల్లిందని ఎస్ఈ శ్రవణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు సోమవారం మండలంలోని వెంకంపల్లి గ్రామంలో జరుగుతున్న విద్యుత్ స్తంభాల మరమ్మత్తు పనులను పరిశీలించారు.వారు మాట్లాడుతూ భారీ వరద తాకిడికి పంటలు నీట మునగడంతో పాటు విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం,ట్రాన్స్‌ఫార్మర్ లు కింద పడడం జరిగిందని ఈ వరదల వలన జిల్లాలో విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లిందని జిల్లాలో 864 విద్యుత్ స్తంభాలు,589 ట్రాన్స్‌ఫార్మర్ తో సుమారు 6.5 కోట్ల నష్టం వాటిల్లిందని,నాగిరెడ్డిపేట్ మండలంలో ఇప్పటికి కూడా మంజీరా నది తీర ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ లు,విద్యుత్ స్తంభాలు నీటిలోనే ఉన్నాయని,రైతుల పంటల దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయంగా విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసి విద్యుత్ ను అందిస్తున్నట్లు వారు తెలిపారు.మండలంలో 160 విద్యుత్ స్తంబాలు,120 ట్రాన్స్‌ఫార్మర్ లు నీళ్లలోనే ఉండడంతో వాటి మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటున్నామని సుమారు 50 లక్షల నష్టం జరిగిందన్నారు.వారి వెంట విద్యుత్ సిబ్బంది ఉన్నారు.



# దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి



రామారెడ్డి సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల తాసిల్దార్ కు సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రామారెడ్డి తాసిల్దార్ కి వికలాంగుల సమస్యల పైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగులకు పింఛను 4 వేల రూపాయల నుండి 6000 రూపాయల వరకు పెంచుతామని అలాగే వృద్ధులు వితంతులతోపాటు ఇతర పింఛన్దారులకు 2000 నుండి 4 వేల రూపాయలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది.ఇంత వరకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోక రెండు సంవత్సరాల నుండి కాలయాపన చేస్తూ పింఛన్ దారులు మభ్యపెడుతూ మోసం చేస్తూ ప్రభుత్వాలు నడుపుతున్నారు.వెంటనే మీరు ఇచ్చిన మాట ప్రకారం సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగుల సమస్యను పరిష్కరించుకొనుటకు తాసిల్దార్ కార్యాలయం ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కోతోల్ల యాదగిరి, మాదిగ ఉప్పల్ వాయి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెనుగుర్తి రాజనర్సయ్య, బి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు, బానపురం సాయిలు, మన అధ్యక్షురాలు సుజాత, జిల్లా నాయకులు సిహెచ్ సాయి వరుణ్, ఆకుల రాజయ్య,కుమ్మరి అంజయ్య,ఆకుల రాజయ్య,రమేష్, రాజయ్య, సిహెచ్ నరేందర్, మండల మహిళా అధ్యక్షురాలు బానపురం లావణ్య, తదితరులు పాల్గొన్నారు.


# కదంతొక్కిన అంగన్‌వాడీలు



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 15. (ప్రజాజ్యోతి). తెలంగాణ అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల ఇళ్ల ముందు సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టో లో అంగన్వాడీ మినీ అంగన్వాడి లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తామని రిటైర్మెంట్ జీవో నెంబర్ 8 సవరణ కాళీ పోస్టుల భర్తీ 24 రోజుల సమ్మె వేతనం తదితర సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి లో ఇంటిముందు అంగన్వాడి టీచర్ ఆయాలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కే చంద్రశేఖర్ సిఐటియు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తో పాటు విద్య వ్యవస్థను పూర్తిగా నిర్ణయం చేయడం కోసం నూతన జాతీయ విద్య విధానం చట్టాన్ని తెచ్చింది ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసిడిఎస్ ను మొత్తం నిర్వహించేస్తున్నది ఇందులో భాగంగా ప్రీ ప్రైమరీ పిఎం శ్రీవిద్య పేరుతో ఐదు సంవత్సరాలలో పిల్లలను విద్యాశాఖను అప్పగిస్తూ నిర్ణయం చేసిందని అన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాలనే నిర్వహించాలి విద్యా బోధన బాధ్యతలను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఇవ్వాలి అదనపు వేదం చెల్లించాలన్నారు. దీంతో పాటు అంగనవాడి సేవలను తప్పనిసరి చేసినప్పి క్యాప్సర్ ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని రద్దు చేయాలనీ ఈ విధానం వల్ల అంగన్వాడి టీచర్స్ అనేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్స్ పనిచేయడం లేదని అనేక ఆకాంక్షాల వల్ల పేస్ క్యాప్సర్ కావట్లేదు కాంగ్రెస్ ప్రభుత్వం మిన పోస్టులు పెట్టిన విధంగా కనీస వేతన 18000 రూపాయలు ఇవ్వాలన్నారు. పిపీఎస్సీ సౌకర్యం కల్పించి హామీ ప్రకారం వెంటనే జీవో నెంబర్ ఇన్ సవరించాలన్నారు. పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2024 జూలై 1 నుంచి చెల్లించి మూడు నెలల పిఆర్సి మినీ టీచర్లకు 11 నెలల ఏరియాస్ రిటైర్మెంట్ అయిన వాళ్లకు 10 నెలల సిబి బకాయిలు వెంటనే చెల్లించి వెంటనే భర్తీ చేయాలన్నారు. సీనియారిటీని బట్టి ఇంక్రిమెంట్ నిర్ణయించి ఐసిడిఎస్ మంత్రి హామీ ప్రకారం కారణ్య నియమకాలు త్వరగా నిర్ణయించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడి ఉద్యోగులకు గ్రాడ్యుటి చెల్లించి, రిటైర్మెంట్ అయిన అంగన్వాడి ఉద్యోగులకు ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ ఇవ్వాలన్నారు. మట్టికల్స్ జీవో నెంబర్ 11 సవరించి ,టీచర్లతో సమానంగా హెల్పర్లకు 20,000 చెల్లించాలన్నారు. 2017 నుండి టీఏ డీఏ ఇంక్రిమెంట్ ఇంచార్జ్ అలవెన్స్ బకాయి చెల్లించి , అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బిఎల్ఓ డ్యూటీ రద్దు చేసి, అదనపు పనులు చేయించకూడదు తదితర న్యాయమైన డిమాండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పిఏ కు గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ముదాము అరుణ్ కుమార్, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి బాబాయి లక్ష్మి, యాదమ్మ ,సురేఖ ,విజయ, సరిత , సుజాత ,సునంద, సిద్దమ్మ ,లలిత ,సురేఖ, రాణి, కవిత ,అలివేలు, స్రవంతి, సరస్వతి ఇందిరా రాజేశ్వరి రాణి ,అంగన్వాడీ టీచర్స్, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ పీఎస్ పరిధిలో జూద స్థావరం పై దాడులు పోలీసుల అదుపులో ఐదుగురు

## మరమ్మతులకు నోచని దాషనమ్మ కుంట రోడ్డు



భిక్కనూరు, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి). బిక్కనూరు పట్టణంలోని గిద్దహరిజనవాడకు వెళ్లే దారి ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో దాషనమ్మకుంట కట్ట రోడ్డు పూర్తిగా ధ్వంసమై, గిద్ద హరిజనవాడకు వెళ్లే మార్గం పూర్తిగా ధ్వంసం అయిపోయింది.ఆ కాలనీకి వేరే మార్గం లేకపోవడంతో రవాణా సౌకర్యాలు మరియు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని, పట్టణానికి కాస్త దూరంగా ఉండడంతో వారాంతపు సంతకు కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని, కాలనీవాసులు మరియు సామాజిక కార్యకర్తలు కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి ద్వారా వినతిపత్రం సమర్పించారు.అందులో ముఖ్యంగా ప్రజల కనీస అవసరాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం ప్రతినిధి గంగల రవీందర్ మరియు కాలనీవాసులు కామారెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది.

## వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టి కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట



భిక్కనూరు, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలంలో రైతు, కార్మిక సంఘల ఆధ్వర్యంలో ఈరోజు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో భారత దేశంలో ప్రాథమిక రంగంగానే చెప్పబడే వ్యవసాయ రంగాన్ని, రైతు కార్మికులను రైతు కూలీలను, కుంటూ పడే విధంగా బిజెపి అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని మరియు రైతులను సంక్షోభంలో నెట్టి వేసే విధంగా వ్యవహరిస్తుందని ,అదేవిధంగా భారతదేశ వేల లక్షల ఎకరాల అటవీ భూములను ప్రైవేటు సంస్థల కు ఇప్పటికే ధారా దత్తం చేసింది.దీంతో కోట్ల మంది కార్మికులు కార్మిక చట్టాల ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.వీటన్నింటిపై ఈనెల ఢిల్లీలో బుద్ధం భవన్లో జరిగే జాతీయస్థాయి కన్వీ కన్వెన్షన్ సమావేశం లో ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం, ఆలిండియా రైతు సంఘం, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు ,సహాయ కార్యదర్శి పద్మ ,కామారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, రాష్ట్ర కమిటీ సభ్యులు బృందంతో పాటు ఢిల్లీకి బయలుదేరడం జరుగుతుంది.

## దొంగలుగా మార్చిన యూరియా కొరత

భిక్కనూరు సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) . భిక్కనూర్ మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన తక్కల్ల గంగారెడ్డి వ్యవసాయ బావి వద్ద రేకుల షెడ్డులో రెండు యూరియా బస్తాలను భద్రపరచగా, ఉదయం చల్లుదామని పొలానికి వెళ్లి చూసేసరికి యూరియా బస్తాలు కనిపించకపోవడంతో, చుట్టుపక్క రైతులను అడగగా ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళ్లడం చూసామని చెప్పడంతో సీసీ ఫుటేజ్ ల ఆధారంగా పరిశీలించగా, గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బస్తాలను ఎత్తుకెళు తున్నట్టుగా ఆరోపించాడు.అసలే అరాకుర యూరియాతో ఇబ్బందులు పడుతున్న రైతు ఈ ఘటనతో లబోదిబోమన్నాడు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 9 మందికి శిక్షలు




కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 15. (ప్రజాజ్యోతి). జుక్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ ఆధ్వర్యంలో నమ్మదగిన సమాచారం మేరకు కందేబల్లూర్ పౌల్ట్రీ ఫారం పై రైడ్ చేసి జూదం ఆడుతున్న 5 గురుని పట్టుకున్నారు.మొత్తం రూ.11,420/- నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యల నిమిత్తం కేసు నమోదు చేయడం జరిగింది.

డ్రంక్ అండ్ డ్రైవ్ చర్యలు:

బిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.1,000/- జరిమానా విధించారు. అలాగే కామారెడ్డి, దేవుని పల్లి, దోమకొండ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనం నడిపిన 8 మందికి మొత్తం రూ.8,000/- జరిమానా విధించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు:

వర్షాల వల్ల జాతీయ రహదారిపై గుంతలు పడి వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఏఎస్పీ కామారెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి ముందస్తు చర్యలుగా వాహనదారులు ముందే గ్రహించే విధంగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది.

## పెన్షన్స్ పెంచాలని తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



మాక్లూర్ సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి ). అన్ని రకాల పింఛన్లను పెంచుతామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీని వెంటనే నెరవేర్చాలని ఎంఎస్పి, వీహెచ్పీఎస్, నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మాక్లూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పంగిర చిరంజీవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ అధ్యక్షులు సరికెల దండోరా పోశెట్టి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రెండు వేల పెన్షన్ 4 వేలు అదే విధంగా 4వేల పెన్షన్ 6కి, నరాల బలహీనత కలిగిన వారికి 15000 పెన్షన్ పెంచి ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చి 22 నెలలు గడుసస్తున్నా ఇప్పటివరకు పెంచిన దాఖలాలు లేవన్నారు. పెన్షన్స్ పెంచకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ మండల కన్వీనర్ మధుసూదన్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు భాస్కర్, ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షులు ఉల్లెంగ లక్ష్మణ్, ఇందూరు వడ్డెన్న,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర నేత భక్తవత్సలం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 15 (ప్రజా జ్యోతి). నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం భక్తవత్సలం నాయుడు సోదరుడు తెలంగాణ ఉద్యమకారులు గడ్డం లీలా వినోద్ కొన్ని రోజుల క్రిందట అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సోమవారం రోజు నిజామాబాద్ రూరల్ భూపతిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు భక్తవత్సలం, లీలా వినోద్ కుటుంబ సభ్యులను వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.గడ్డం లీలా వినోద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తొలి దశ, మల్లి దశలలో గడ్డం లీలా వినోద్ చురుగ్గా పాల్గొన్నారు. తాను తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు నాతో పాటు పని చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెంట ఎ ఎం సి చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికెట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,డిచ్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అగ్గు భోజన, బాగా రెడ్డి తదితరులు ఉన్నారు.




## తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

రెంజల్, సెప్టెంబర్, 15 (ప్రజాజ్యోతి) : పెన్షన్ల పెంపు కోసం తహసిల్దార్ కార్యాలయం ముట్టడి. రెంజల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్లు పెంపు కోసం సాటాపూర్ చౌరస్తా నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెంజల్ తహసిల్దార్ శ్రావణ్ కుమార్ కు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, వితంతువులుక పెన్షన్లు పెంచాలని సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్ అండ్ విహెచ్ పిఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించామని మండల అధ్యక్షుడు రవి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ప్రభుత్వం పది సంవత్సరాలు కాలయాపన చేసి వికలాంగులను పట్టించుకోని పరిస్థితి నెలకొందని అన్నారు. తక్షణమే పెన్షన్ పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బండారి పోశెట్టి, రవి, సాయిలు, గంగాధర్,వృద్ధులు, వితంతువులు కార్మికులు ఒంటరి మహిళలు వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజావాణి లో 23 ఫిర్యాదులు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 15 (ప్రజా జ్యోతి). నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 23 ఫిర్యాదులందగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ లకు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.



## నిజాంసాగర్ ప్రాజెక్టు 5 గేట్ల ఎత్తివేత

నిజాంసాగర్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 15 .ఉమ్మడి జిల్లా వరప్రదాయని ఆయన నిజాంసాగర్ ప్రాజెక్టుకు సోమవారం భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు 5 గేట్లు ఎత్తి 33,910 క్యూసెక్కుల నీటిని దిగవన ఉన్న మంజీరా నదికి విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఏఈఈలు సాకేత్, అక్షయ్ తెలిపారు. మరో ఒక్క వెయ్యి క్యూసెక్కుల నీటిని ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా పంట సాగుకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు ఎగువ భాగాల నుండి 38,829 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్లు వెల్లడించారు. దీంతో ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు (17.802 టీఎంసీ)లు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 1404.72 అడుగుల (17.397 టీఎంసీ)లు నీటి నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## విశ్వేశ్వరయ్య సేవలు మరువలేం

### పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 15 (ప్రజాజ్యోతి). ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని నిజాంబాద్ పాలిటెక్నిక్ కళాశాల లో పూర్వ విద్యార్థుల సంఘం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ ఆఫ్ పోలీస్ పి సాయి చైతన్య విచ్చేసి పూలమాలతో మోక్షగుండం విశ్వేశ్వరయ్య కు నివాళులర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులను రిటైర్డ్ ఇంజనీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. చాలామంది ఇంజనీర్ ఈ దేశంలో పనిచేశారు కానీ మనం మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను ఎందుకు జన్మదినాన్ని ఇంజనీర్స్ డే గా జరుపుకుంటున్నాం, వారు దేశానికి చేసినటువంటి సేవలు, ఇంజనీరింగ్ విభాగంలో వినూత్నమైనటువంటి సేవలు, మన రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ కి భారతదేశానికి చేసిన సేవలను గుర్తించి, భారత ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం జరిగింది. వారి జన్మదిన జరుపుకుంటున్నాం ప్రతి ఒక్క విద్యార్థి ఇది నీకు పునాది ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. మీరందరూ కూడా బాగా కష్టపడి చదివి మీకు మీ తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే ఎవరు కూడా డ్రగ్స్ మహమ్మారి నీ పారదోలాలి. ప్రతి సంవత్సరం ముందు యువత ట్రాఫిక్ రూల్స్ పాటించి హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉంది. డ్రగ్స్ ను మన నుంచి దూరం ఉంచుకోవడానికి యువత ముందుండాలి. ఇంజనీర్స్ ఈ దేశానికి నిర్మాతలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా




శ్రీమతి పి భారతి ప్రిన్సిపల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్, సహ అధ్యక్షుడు కేఎల్వి రమణ , సంయుక్త కార్యదర్శిసత్యనారాయణ, వినోద్, మోహన్ కుమార్, బాలచందర్, బాబా శ్రీనివాస్, వై గణేష్, కళాశాల అధ్యాపకులు నాగరాజ్ ,నరేష్ కళాశాల అధ్యాపకులు మరియు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఇంజనీర్లను సన్మానించడం జరిగింది. జి. గంగాధర్ డి ఈ రిటైర్డ్, పి వీరేశం ఏ డి ఈ రిటైర్డ్, రాజయ్య విశ్రాంత డి వై ఈఈ పంచాయతీ రాజ్ ,రమణ విశ్రాంత డి ఈ ఆర్%ఆ% బి.వై గణేష్ పూర్వ విద్యార్థి మాస్టర్ అథ్లెటిక్ రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినందుకు సన్మానించడం జరిగింది.పాలిటెక్నిక్ కళాశాల టాపర్స్ విద్యార్థులు ఆరుగురికి గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ పేమెంటు మరియు బిగాల కృష్ణమూర్తి ట్రస్ట్ నుండి పదివేల రూపాయలు చెక్కు సర్టిఫికెట్ తో బహుకరించడం జరిగింది,

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మణ్



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 15 (ప్రజాజ్యోతి). హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నిజామాబాద్ జిల్లాకు చెందిన నీ రెడ్డి లక్ష్మణ్ ను జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ సోమవారం నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నీరడి లక్ష్మణ్ మాట్లాడుతూ.. జాతీయ చైర్మన్ సూచనల ప్రకారం వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిబంధన ప్రకారం విధులు నిర్వహిస్తానని లక్ష్మణ్ తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన లక్ష్మణ్ ను పలువురు అభినందించారు.

## కొత్తూరులో సీజనల్ వ్యాధులపై అవగాహన

కమ్మర్ పల్లి సెప్టెంబర్ 15,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలం హస కొత్తూరు గ్రామంలో సోమవారం రోజున ఇంటింటికి తిరిగి జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలను సేకరించారు. దోమల వాళ్ళ వచ్చే అనారోగ్యం గురించి ప్రజలకు అవగాహన కలిపించలని ఆరోగ్య విస్తీర్ణఅధికారి సత్యనారాయణ ఆశ లను ఆయన కోరారు. ఈ వర్షాకాలంలో దోమలు ఎక్కువగా ఉండటం వలన మలేరియ, డెంగ్యూ లాంటి విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని అవగాహన కలిపిచ్చారు. బయట తినుబండారాలను తినకూడదని తద్వార కలరా, టైఫాయిడ్ సోకే ప్రమాదం ఉందని అన్నారు.ఈ విధంగా జరుగుతున్న సర్వేలను చౌట్పల్లి పరిధిలో ని గ్రామాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

